


# మువ్వమురళి

వి. రాజారామమోహనరావు

అతను వాయిస్తూ ఉంటాడు. ఆమె చూస్తూ ఉంటుంది. జనాన్ని నిలవేసే బలీయత ఎక్కువ అతని వాద్యంలో ఉందో ఆమె చూపుల్లో ఉందో తెలుసుకోవటం కష్టం.

ఆ గానం అలా సాగుతూనే ఉంది. ఆమె అలా చూస్తూనే ఉంది, మురళిని, మురళిమీద కదిలే అతని వేళ్ళని.

అతను తను వాయిస్తున్న మురళినైనా చూడలేడు. కాని అతని హృదయానికి, అతని వేళ్ళకి, అతని ఒంట్లో ప్రతి అణువుకి పూర్తిగా తెలుసు, ఆ మురళిలో ప్రతి భాగం.

ఒకటి. . .రెండు. . . మూడు. . . ముగిసిన పాటలసంఖ్య పెరుగుతూ ఉంది. ఆ గానవాహిని అలా ప్రవహిస్తూ ఉంది. మురళికి చివరఉన్న మువ్వను మధ్యలో చిటికిన వేలుతో తాటిస్తున్నప్పుడు తన్మయత తత్తరపాటుతో, నీటి గలగలలాగ గాలి సవ్వడిలాగ ఆ చిరుమువ్వశబ్దం ఆ మంజుల నాదానికి మధురిమ తెస్తూంది.

మువ్వను మూడుసార్లు తాటించి మురళికి విశ్రాంతి ఇచ్చాడు.

ఒక్కొక్కరే వెళ్ళిపోయారు. పరిచిన గుడ్డ మూట కడుతూంది ఆమె. మురళి చివరనున్న మువ్వను ఇటూ అటూ కదుపుతున్నాడు అతను.

రిక్షావచ్చి ఎదురుగా ఆగింది. వంగిఉన్న ఆమె ఒకసారి తలెత్తి చూచింది.

"ఎవరు లక్ష్మి రంగడేనా?"

"ఊ. . .రా" అంటూ చెయ్యి పట్టుకు తీసుకువచ్చి రిక్షా ఎక్కించింది అతన్ని.

రిక్షా తొక్కుతూ మధ్యలో రెండు మూడుసార్లు వెనక్కి తిరిగి చూశాడు రంగడు. ఆమె ఎటో

చూస్తూంది.

● ● ●

వెన్నెల్లో ఎటో చూస్తూంది ఆమె. ఆమెను ఉద్వేగంతో ఆమె నీలి కుంతలాన్ని చూస్తూ కూర్చున్నాడు రంగడు.

నిశ్శబ్దాన్ని ఇద్దరూ భరించలేరు.

"ఏం, అలా ఉన్నావేం?" అడుగుదామనుకున్నాడు రంగడు.

"మామకి కళ్ళుంటే. . ." రంగడివేపు తిరిగి గుడిసెలోకి చూస్తూ అంది లక్ష్మి.

రంగడి హృదయపు పొరల్లో ఎన్నాళ్ళ నించో దాగిన భయం కదిలింది ఈ మాటలో.

"ఏం, ఏమైంది ఇప్పుడు?" తడబడింది గొంతు.

"అబ్బే ఏం లేదు. . ." ఉండిఉండి వెనక్కి వాలుతూ ఫక్కుమని నవ్వింది లక్ష్మి.

భయపడ్డాడు రంగడు.

"రాత్రి నువ్వు పడుకున్న తరవాత ఏమనుకున్నానో చెప్పనా?"

మాట మారుస్తూందనీ తెలుసు. అదే కావాలి రంగడికి. చెప్పమన్నా, వద్దన్నా రాత్రి ఏమనుకుందో చెప్తుందనీ తెలుసు.

"నువ్వు మురళి వాయించటం నేర్చుకోకూడదు?"

ఉలిక్కిపడ్డాడు రంగడు లక్ష్మి అన్నదానికి కాదు, తరవాత ఏమంటుందో అని.

"మామకు ఎన్నాళ్ళనించో ఓ కోరిక ఉంది. తన పాట, తన కళ ఎవరికేనా నేర్పాలని."

రంగడికి తెలుసు దాని వెనక భావం.

"ఏం నీకు ఇష్టం లేదా మురళి పాటంటే?"

"లేదూ. . . ఉంది" అని చెప్పలేక—

"ఏం నే నేర్చుకోవడం నీ కిష్టమా?" అన్నాడు.

మౌనంగా మృదువుగా ఊపింది తల కిందికి పైకి.

"అయితే నేర్చుకుంటాను."

కొబ్బరిచెట్టు ఆకులు మెల్లిగా కదిలాయి చల్లటి గాలికి.

"నిజంగానా!"

జవాబు చెప్పలేదు రంగడు. మృదువుగా ఆమె ముంగురులు సవరించాడు.

● ● ●

"రంగా, స్వరం అదుపులో ఉండాలంటే, గాలిని ఊదేటప్పుడు. దమ్ము బిగపట్టాలి."

ఆ పాటి సాధన అయిపోయిన తరవాత అన్నాడతను.

చేతిలో మురళి అటూ ఇటూ కదుపుతూ 'ఊఁ' అన్నాడు రంగడు.

లక్ష్మి లేచి గుడిసె బయటికి వెళ్ళింది.

మువ్వను రెండు వేళ్ళమధ్య తిప్పుతూ కూర్చున్నాడతను.

"రంగా, నాకు కళ్ళు లేవు కాని అంతకంటే అమూల్యమైనవి రెండున్నాయి. లక్ష్మి, మురళి. . . లక్ష్మి నా ప్రాణం. . . మురళి నా హృదయం. అందులో ఒకటి నీ చేతిలో ఉంది ఇప్పుడు."

రంగడు చేతిలో మురళి వేపు చూశాడు.

గుడిసె తలుపువేపు చూశాడు. . కొబ్బరిచెట్టు కింద నిలబడి ఎటో చూస్తూంది లక్ష్మి.

"రంగా, నా కల నెరిగిపోనీకు. . . ." మురళి తీసుకుంటూ భారంగా అన్నాడతను.

మాటలు ఇస్తున్నప్పుడు ఏదో కసి. . . కోపం. . . చిరాకు. . . రంగడికి ముందే తెలుసు అసలు ఇది సరిపడదని.

ఈ సాధన తనకి తలుపు తెరిచిన పంజరమని తెలుసు. ఈ విసుగు, చిరాకు ఉంటాయని తెలుసు.

"మురళి. . . లక్ష్మి. . . ప్రాణం...హృదయం..." గొణుక్కుంటూ బయటికి వచ్చాడు.

● ● ●

"నిన్న నువ్వు చాలా బాగా వాయించావు." రంగడి భుజంమీద నించి కళ్ళల్లోకి చూస్తూ అంది లక్ష్మి.

అలా అంటుందని తెలుసు రంగడికి. ఆమె మాటల వల్ల తృప్తి కన్న ఎక్కువ అసంతృప్తే కలిగిందతనికి. ఇది వరకైతే ... మనస్సు ఏవేవో పాత స్మృతుల్ని ముందు వేసింది.

"చివరికి లక్ష్మి మాటలు కూడా తృప్తిని కలిగించే శక్తి కోలుపోతున్నాయి."

తిరిగి భయపడ్డాడు రంగడు. భయానికి కావలా కాస్తున్న సన్నటి హృదయపు పొర ఒకటి తెగింది.

దీని కంతటికీ కారణం? . . .

లక్ష్మి పూర్తిగా నాది కాదా?

"లక్ష్మి, నా కొక కోరిక ఉంది. . ." లక్ష్మి కళ్ళల్లోకి సూటిగా చూస్తూ అన్నాడు రంగడు.

ఏమిటని అడగక్కర్లేదనీ, రంగడు చెప్పకుండా ఉండలేడనీ తెలుసు.

"ఆ మురళి నాకు కావాలి."

ఉలిక్కిపడింది. రంగడి నోరుపడ్డ మొదటిసారిగా మూగవోయింది లక్ష్మి మనసు.

తేరుకొని "రంగా" . . . ఏదో చెప్పబోయింది లక్ష్మి.

ఎటో చూస్తున్నాడు రంగడు.

ఏం చెప్పినా వినడని తెలుసు.

"వద్దు రంగా." గుడిసెవేపు వెళ్ళిపోయిందామె. గొంతుకి మనస్సు కలుక్కుమంది.

"వద్దు లక్ష్మీ, నా కేమీ వద్దు." పరిగెత్తుకు వెళ్ళి చెప్పాలనిపించింది.

లక్ష్మి. . మురళి . . నా ప్రాణం...నా హృదయం అతని మాటలు గుర్తు వచ్చాయి. అంతే, అలాగే నిలబడిపోయాడు.

"ఇదుగో రంగా మురళి." లక్ష్మి స్వరంలో బాధ స్పష్టంగా ధ్వనిస్తూంది.

'లక్ష్మి నా కెందుకిది? వద్దు' అనాలనిపించింది రంగడికి, దాని ఉపయోగం ఏమీ లేదని తెలుసు. లక్ష్మి అద్దమయితే తన భావ ప్రపంచం చూడటానికి అద్దం వెనక కళాయిలాంటిది మురళి. మౌనంగా తీసుకున్నాడు. అటూ ఇటూ తిప్పుతూ కూర్చున్నాడు రంగడు. అలాగే ఆ మురళిని కొన్నాళ్ళు చూసి మెల్లిగా లేచింది లక్ష్మి.


లక్ష్మి వెళ్ళిపోతూందని తెలుసు. లక్ష్మిని ఆపాలి

(తరువాయి 34 వ పేజీలో)


పెద్దలకు మాత్రమే!!

దాంపత్య జీవితంలోని బలహీనత గూర్చి మీరు చింతపడవద్దు

**జీవన స్పెషల్**



రుచియైన ఆయుర్వేద టానిక్, ఉత్తమ గుణములు కలది. కోల్పోయిన శక్తిని చేకూర్చి మీ దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేస్తుంది. స్త్రీలు ప్రసవానంతరం "జీవన స్పెషల్" సేవించిన, యవ్వనవతులుగా ఉందురు.

ఎక్కువ ఫలితానికి :

పాలు వాడటం మంచిది—కావలసినంత దేహవ్యాయామం చేయవలెను—గుడ్డు వాడరాదు.

ముఖ్య గమనిక : జీవనస్పెషల్ మీదేహాన్ని తొందరగా పోషించు శక్తిగలది కాబట్టి మూడు వారములు సేవించిన తర్వాత ఒక వారంరోజులు మానివేయుట చాల అవసరం. లేనియెడల లావై పొడుగు లేక దాంపత్య వాంఛ అధిక మగును. ఆరోగ్యం, బలం చేకూరిన వెంటనే మాని వేయవలెను. 450 గ్రాముల ప్యాకింగ్‌లో లభించును. ధర రు. 10/—ప్యాకింగు, పోస్టేజి అదనం.

మేము క్రొత్తగా ప్రవేశపెట్టినది:- "అమృతలేపనం"

"జీవన స్పెషల్"కు తోడు నిక్కటి పటువైనది. 25 మి. లీ ల సీసా 1కి రు. 10/—లు నికరం. ఉచిత లిటరేచరుకు వ్రాయండి. సగం విలువ అడ్వాన్సుగా ఆర్డరుతో పంపవలెను. మిగిలినది వి. పి. పి. మీద చెల్లించవలెను. ఆర్డర్లు దిగువ అడ్రసుకు పంపవలెను.

ఉత్తరములన్నియు ఇంగ్లీషులోనే వ్రాయవలెను.

**Manager, Jeevamritham Oushada Sala,**
**CALICUT-1, (S. INDIA)**


Chief Physician: Dr. K. N. RAMDAS. Phone 3607 & 2419

శాఖలు : ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒరిస్సాలలో ముఖ్యమైన అన్ని టౌన్లలో స్టాకిస్టులు కావలెను. షరతు, నిబంధనలకు వ్రాయండి

సుకుమారమైన పరిమళం కలది

SOCIETY GULAB

सोसाइटी गुलाब




వ్యాపార భోగట్టాలకు:

THE BANGALORE AGARBATHI MANUFACTURERS' CO-OP. SOC. LTD.

9 SHANTAPPA LANE, BANGALORE-2• Phone: 72785

LONGER LASTING and REFRESHING

* ప్రతి టౌనులోను ఏజంట్లు కావలెను.*






## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయుతేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాన్నూ, వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ మొదలు 12 మాసములలోనూ మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విధివిక్షేపములు, లాటరీ, అకస్మాత్ ద్రవ్యలాభము మొదలగు వానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-25 పైకముమాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము కేనా లైనా ప్రయోగం శాంతిచేయు విధానము కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనిఎడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**PT. DEV DUTT SHASTRI, RAJ JYOTSHI (A.P.W.)**
**POST BOX NO. 86, JULLUNDUR CITY.**



# సువాసనగల చార్మిస్ స్నో రాసుకొంటే ఇప్పుడు మనోహరమైన ముఖవర్చస్సు కలుగుతుంది!




చార్మిస్ స్నో మీ ముఖ వర్చస్సుకు మెరుగులు దిద్దుతుంది. మీ ముఖము మృదువుగా, నవనవలాడుతూ ఉంటుంది. దాని మోహక సువాసనకు మీరు ముగ్ధులవుతారు!

ఇప్పుడు కొత్త ఎలి మరియు బంగారు రంగు ప్యాకులో లభిస్తోంది

చార్మిస్ స్నో మీ అందమును పెంపొందిస్తుంది, ముఖవర్చస్సుకు ...

ఉచితము! ప్రతి ప్యాకులో ఒక చిటర సిల్కు రిబ్బను!


(31 వ పేజీ తరువాయి)

కాని ఆపలేకపోయాడు. లక్ష్మి నీడలా కదిలిపోయింది గుడిసెలోకి.

• • •

"లక్ష్మి, రంగడింకా రాలేదేం?"

ఏం సమాధానం చెప్పాలో తెలియక "ఏమో" అంది లక్ష్మి.

"ఈ రోగా మురళి ఇచ్చిందిలే లక్ష్మి."

హృదయంమీద కొరడాదెబ్బతో వాత పెట్టినట్టనిపించింది లక్ష్మికి. లోపలినించి మెలికలు తిరుగుతూ పొంగుకు వచ్చింది దుఃఖం.

"లక్ష్మి, ఇటురా"

మౌనంగా అతని దగ్గిరికి నడిచింది.

లక్ష్మి చెక్కిళ్ళవేళ్ళ తెంచ్య పోనిచ్చాడు. తం తిప్పుకోవాలనుకుంది.

"ఏడుస్తున్నావా?"

వణుకుతూ ఒదిగిపోయింది అతనిలో.

"మురళి లేదు కదూ?" నీళ్ళ నిమురుతూ అన్నాడు. ఏడుపు ఎక్కువయింది లక్ష్మికి.

"రంగడికిచ్చావు కదూ?"

ఎక్కిఎక్కి ఏడ్చేసింది లక్ష్మి.

"ఊరుకో లక్ష్మి. . ఊరుకో" అన్నాడు లాలనగా.

• • •

మనసంతా చిరాకుగా ఉంది రంగడికి. తనది అనుకున్న లక్ష్మి . . . పూర్తిగా తనది కాదేమో అన్న అనుమానమే దానికి కారణం.

"నాకు వద్దు ఈ మురళి నాకు వద్దు."

పరిగెట్టాడు గుడిసె దగ్గిరికి . . అప్పుడే బయటికి వస్తూంది లక్ష్మి.

"లక్ష్మి..." ఏదో అనబోయాడు రంగడు.

"రంగా, ఇంకెప్పుడూ నాకు కనపడకు."

రంగడికి మొదటిసారిగా తెలిసింది ఆత్మవంచన చేసుకున్నాడని. ఇప్పుడు రంగడు మనిషి.

ఇదంతా నన్ను నేను చేసుకున్న మోసమని చెప్పుదామనుకున్నాడు.

"వద్దు రంగా, ఏమీ చెప్పకు ఈ కలతనిదుర . . . ఈ కల ఎలా ముగుస్తుందా అనుకున్నాను."

"లక్ష్మి!" . . . ఏం చెప్పినా ఫలితం లేదని తెలుసు. కానీ ఏదో చెప్పాలన్న కోరిక పోలేదు రంగడికి.

రంగడి కళ్ళల్లోకి చూస్తూ నిలబడింది లక్ష్మి.

ఎంత ప్రయత్నించినా మాట పెగల్లేదు రంగడికి.

వెనక్కితిరిగిపోయింది లక్ష్మి.

తన ముందునించి చివరిసారిగా తిరిగి వెనక్కి వెడుతూందని తెలుసు.

ఆగింది లక్ష్మి!

"ఇదుగో రంగా." ఏదో అందిస్తూంది.

లక్ష్మి అరచేతిలో మువ్వ. . . మురళిచివర ఉండే మువ్వఉంది. యాంత్రికంగా అందుకున్నాడు రంగడు.

"మురళి చాలామంది వాయిస్తారు రంగా. ఏనాటికేనా మామకన్న మధురంగా వాయించగలవేమో ... కాని హృదయం ఝల్లుమనేలా ఈ మువ్వని తాటించటం మామ కొక్కడికే తెలుసు . . . ఏనాటికేనా. . ."

ఇంక నిలబడకుండా గబగబా వెళ్ళిపోయింది లక్ష్మి.

★